



2

## పార్లమెంట్‌లో నేడు ఛావా చిత్ర ప్రదర్శన


కలం
# నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 27 మార్చి 2025
సంపుటి: 14, సంచిక: 354 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




2

## దేవుళ్ళపై ఒట్టు పెట్టి మోసం చేసిన రేవంత్

బీఆర్ఎస్ పార్టీపై ఉన్న కోపాన్ని రైతులపై ప్రదర్శిస్తున్న కాంగ్రెస్

# కేటీఆర్‌కు భట్టి వార్నింగ్

ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరిక

వద్దురా నాయనా.. 20 పర్సంట్ కమీషన్ పాలన

అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన



**హైదరాబాద్ మార్చి 26 (నిఘా న్యూస్):** అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సభలో బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం శాసనసభలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా సచివాలయంలో కమీషన్లపై, కాంట్రాక్టర్ల ధర్నా గురించి కేటీఆర్ ప్రస్తావించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క స్పందిస్తూ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అన్నారు. భట్టి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. వద్దురా నాయనా 20 పర్సంట్ పాలన అంటూ అసెంబ్లీ ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం వద్ద నిరసన తెలిపారు. ఇది పర్సంటేజ్‌ల పాలన అంటూ నినాదాలు చేశారు. ఇదేమి ప్రభుత్వం.. 20 శాతం, 30 శాతం పర్సంటేజీల ప్రభుత్వం అని కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు.

## నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

2

వంద శాతం రాయితీతో రూ. 50 వేల యూనిట్లు

## పార్టీ మారినోళ్లను... మంత్రులను చేసిన బీఆర్ఎస్



**అప్పుడు రాని ఉప ఎన్నికలు ఇప్పుడు ఎలా వస్తాయి..!**

గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ వచ్చి అడిగినా సమస్యలు పరిష్కరిస్తాం

కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్‌లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరు..?

- బెట్టింగు లాంటి వ్యసనాలకు తెలంగాణలో తావు లేదు
- రాష్ట్రంలో ఏ ఉప ఎన్నికలు రావు, అభివృద్ధిపై ధ్యాస పెట్టండి
- గతంలో అనుసరించిన సాంప్రదాయాలనే మనం ఆచరిస్తున్నాం
- అభివృద్ధి కోసం భూములు సేకరించాలా వద్దా
- ప్రతిదీ అడ్డుకోవాలనే కుట్ర ఏమాత్రం మంచిది కాదని హెచ్చరిక
- మల్లన్న సాగర్‌లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కేసులు వేయించింది ఎవరు?
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం

**హైదరాబాద్ మార్చ్ 26 (నిఘా న్యూస్):** ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా ఉప ఎన్నికలు రాలేదు. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బుధవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు మనం ఆచరిస్తున్నాం. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దు. ఏ ఉప ఎన్నికలు రావు.మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు, మా దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపక్షానికి మేం సూచన చేస్తున్నాం. మీ పై మాకు ద్వేషం లేదు. ప్రజలు మిమ్మల్ని ఎప్పుడో శిక్షించారు. ఇక మీపై మాకు కోపం ఎందుకుని ఉంటుంది. ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వండి అని సూచించారు. ఎవరైనా ప్రత్యక్షంగా,

..మిగతా 2లో



## ఏపీలో లిక్కర్ స్కాం

నాలుగు వేల కోట్లు విదేశాలకు తరలించారని ఆరోపణలు

అమిత్ షా తో చర్చలను బాబుకు వివరించిన ఎంపి

**అమరావతి మార్చ్ 26 (నిఘా న్యూస్):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు భేటీ అయ్యారు. నిన్న (మంగళవారం) కేంద్ర .

.మిగతా 2లో

## కేసీఆర్ పదేళ్ల పాలనలో... 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు

ఆనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు

రేవంత్ మంచోడు కాబట్టే మీరు మాట్లాడుతున్నారు

అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి 26(నిఘా న్యూస్):** అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆనాడు విపక్ష సభ్యులను కనీసం మాట్లాడ డానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా విపక్షమే లేకుండా చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్


..మిగతా 2లో

## కూనంనేనికి 30 ఏళ్లకు జ్ఞానోదయం

ఖర్చులేని ఇజం టూరిజం మాత్రమే: సిపిఐ ఎమ్మెల్యే

కూనంనేని వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందన

అప్పుడు కమ్యూనిస్టులు తనపై మండిపడ్డారన్నచంద్రబాబు



**అమరావతి మార్చి 26 (నిఘా న్యూస్):** కొత్త గూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. అమరావతిలో జరుగు తున్న కలెక్టర్ల సదస్సులో కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యల్ని చంద్రబాబు నాయుడు ప్రస్తావించారు. గతంలో తాను చేసిన

..మిగతా 2లో



2


## జగన్‌ను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు: పేర్ని

## లంచగొండుల పాపం పేదలకు శాపం

భద్రాచలంలో కుప్పకూలిన ఆరు అంతస్తుల అక్రమ భవనం

ఇద్దరు మృతి.. పలువురికి గాయాలు

శిథిలాలు తొలగిస్తేనే మృతుల సంఖ్యపై స్పష్టత



2



## పాప వినాశనంలో అసాంఘిక కార్యక్రమాలు

అటవీశాఖ అధికారి వివేక్ ప్రకటనపై ప్రభుత్వం స్పందించాలి

తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం. గురుమూర్తి

2

## మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక రెడీ

తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం

అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్



2



## దేవుళ్ళపై ఒట్టు పెట్టి మోసం చేసిన రేవంత్

### బీఆర్ఎస్ పార్టీపై ఉన్న కోపాన్ని రైతులపై ప్రదర్శిస్తున్న కాంగ్రెస్

**జోగులాంబ గద్వాల, మార్చి 26 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌పై ఉన్న కోపాన్ని రైతులపై చూపిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. యాసంగిలో రాష్ట్రంతోపాటు జోగులాంబ గద్వాల జిల్లాలోని నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం సమావేశం నిర్వహించకుండా యాసంగి పంటల ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. వరంగల్ డిక్లేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసాను మూడు ఎకరాలతోనే బందు చేసిందని అన్నారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి ఒట్లు వేసి అటు దేవుళ్లను, ఇటు రైతులను నిండా మోసం చేశాడని ఆరోపించారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల నుంచి వ్యతిరేకతను మూట గట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రేలంపాడు రిజర్వాయర్‌లో నాలుగు టీఎంసీల నీటిని నిలువ చేసుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ యాసంగిలో రైతులు ప్రభుత్వం, అధికారుల మాటలు విని పంటలు సాగు చేస్తే, ఆ పంటలకు ప్రస్తుతం నీరులేక ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ పరిధిలో గత 50 ఏళ్ల కాలంలో ఏనాడు కూడా ఇలాంటి పరిస్థితి కనిపించ లేదని మాజీ మంత్రి అన్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ కింద 47 వేల ఎకరాలలో రైతులు వివిధ పంటలు సాగుచేశారని, ప్రస్తుతం పది రోజులుగా నీరు నిలిచిపోవడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఇక్కడి రైతుల పొలాలకు నీరు ఇచ్చి పంటలను కాపాడలేక పోయారని వాపోయారు. ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటే నీటిపారుదల మంత్రి రైతుల బాగోగులు పట్టించుకోకుండా ఆ సీటుపై కన్నేశాడని అన్నారు. పాలమూరు జిల్లా మంత్రికి కక్షలు కార్పణ్యాలపై ఉన్న శ్రద్ధ రైతుల పంటలను కాపాడడంలో లేదని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఓవైపు పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే వారిని పరామర్శించడానికి కూడా ఈ నాయకులకు తీరిక లేదని విమర్శించారు. పదేళ్లలో ఎప్పుడు కూడా రైతుల పంటలు ఎండకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడితే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటలు ఎండడానికి కారణమయ్యాడని ఆరోపించారు. ప్రస్తుతం రైతులకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని మాజీ మంత్రి ప్రశ్నించారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతుల పంటలు కాపాడాలని మాజీ మంత్రి కోరారు.

## కూనంనేనికి 30 ఏళ్లకు జ్ఞానోదయం

మొదటి పేజీ తరువాయి...

వ్యాఖ్యలను కూనంనేని సమర్థించడంతో ఏపీ ముఖ్యమంత్రి స్పందించారు. పర్యాటక రంగానికి ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు .తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం పర్యాటక రంగంలో ఉందన్నారు. తాను ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, ఏ ఇజం లేదని తాను అంటే కమ్యూనిస్టులు తనపై విరుచుకుపడ్డారన్నారు చంద్రబాబు. ఇప్పుడు ఖర్చు లేని ఇజం టూరిజమేనని సీపీఐ ఎమ్మెల్యే స్టేట్‌మెంట్ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. తన మాటలు, ఆలోచనలు అర్థం చేసుకోవడానికి 30 ఏళ్లు పట్టిందని నవ్వుతూ సరదాగా వ్యాఖ్యానించారు. కానీ ఇప్పుడంత సమయం లేదని త్వరగా రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రజల జీవితాల్లో మార్పులు తేవాలని కలెక్టర్లకు సూచించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయనికలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధి ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టాలని సూచించారు. టూరిజం ద్వారా స్థానికగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని, అప్పుడు ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఎక్కువ ఖర్చు లేకుండా ప్రజలకు ఉపాధి కల్పించే రంగం పర్యాటకం అని వ్యాఖ్యానించారు. కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలంగాణ అసెంబ్లీలో గతంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యల్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. గతంలో చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. ఏ ఇజం లేదు, ఇక టూరిజమే ప్రధానం అనేవారు. ఏ ఇజం లేదంటే అప్పుడు మాకు కోపం వచ్చేది. కానీ, నిజంగా ఖర్చులేని ఇజం ఏదైనా ఉందంటే అది టూరిజమే' అంటూ వ్యాఖ్యానించారు. కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన కలెక్టర్ల సదస్సులో ప్రస్తావించారు. తాను 30 ఏళ్ల క్రితం చెప్పినప్పుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికి అర్థం చేసుకున్నారని వ్యాఖ్యానించారు.

## ఏపీలో లిక్కర్ స్కాం


మొదటి పేజీ తరువాయి...

హోం మంత్రి అమిత్ షాతో భేటి తరువాత బుధవారం చంద్రబాబుతో భేటీ జరిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. మద్యం కుంభకోణం వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. మద్యం స్కాంపై కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. గత వైసీపి ప్రభుత్వ హయాంలో భారీగా మద్యం కుంభ కోణం జరిగిందని ఎంపీ లావు పార్లమెంటులో చెప్పిన విషయం తెలిసిందే. నాలుగు వేల కోట్లను విదేశాలకు తరలించారంటూ ఆరోపణలు చేశారు. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా కలిసి చర్చించారు. ఇవాళ ముఖ్యమంత్రిని కలిసి ఢిల్లీ పరిణామాలను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వివరించారు.

# నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

### వందశాతం రాయితీతో రూ. 50 వేల యూనిట్లు

**హైదరాబాద్ మార్చి 26(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో యువ వికాసం పథకం నిరుద్యోగులకు వరంగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు ప్రత్యేకంగా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం సహాయం చే యడానికి ప్రభుత్వం వివిధ చర్యలను అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు మండలాలు, సంక్షేమ వర్గాల జనాభా ఆధారంగా యూనిట్లు మంజూరు చేయనున్నారు. రూ.50 వేల విలువైన యూనిట్లకు 100 శాతం రాయితీ కల్పిస్తారు. ఈ పథకం విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా అర్హుల్కైన యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విధివిధానాలు ఇలా ఉన్నాయి. కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మొత్తం యూనిట్లలో 25 శాతం




మహిళలకు దీనిలో వితంతు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు ఉంటాయి. తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్నవారికి, స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌ను పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసి.. సంబంధిత పత్రాలను జతచేసి మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేయాలి. ఇటువంటి పథకాల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల రూపాయల కుటుంబ ఆదాయం, పట్టణాల్లో 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారు ఈ పథకంలో భాగస్వామి కావచ్చు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు కొన్ని ముఖ్యమైన పత్రాలు జతచేయాలి. వాటిలో రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలి. ఎంపికైన వారికి 15 రోజుల పాట ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తారు. ఆ తర్వాత యూనిట్లను మంజూరు చేసి, అవసరం అయిన వారికి సహాయం చేస్తారు. ఇక యూనిట్ గ్రౌండ్ చేసిన వారికి ఆరు నెలల నుంచి ఏడాది వరకు నిపుణుల ఆధ్వర్యంలో సాంకేతిక శిక్షణ ఇస్తారు. వ్యవసాయం కాకుండా ఇతర పథకాలకు దరఖాస్తు చేసిన వారి వయస్సు 21 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలి. వ్యవసాయ పథకాలకు అయితే 21 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు అర్హులు. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా ఏప్రిల్ 5 చివరి తేదీగా నిర్ణయించారు. తర్వాత ఏప్రిల్ 6 నుంచి 20 వరకు మండలస్థాయి కమిటీల ద్వారా అర్హులను ఎంపిక చేస్తారు. జూన్ 2 తర్వాత అర్హులకు మంజూరు పత్రాలు జారీ చేస్తారు.

## కేసీఆర్ పదేళ్ల పాలనలో... 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు

మొదటి పేజీ తరువాయి...

సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు.పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని, బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ పీసీసీ పదవిని రూ. 50 కోట్లకు కొన్నాడని కోమటి రెడ్డి అన్నాడని కెటిఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్, ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. మీకు నాయకుడే లేడు. సభకు రావడమే మానేశారని తెలిపారు. ప్రజల సమస్యలు చెప్పడానికి సభకే రావడం లేదు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మీరు ఇంకా ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారు. లేకుంటే నిన్నటి నుంచి ఒకలెక్కా, ఇవాల్టి నుంచి ఇంకో లెక్క అన్నట్టు ఉండేది. సైరన్ సప్పుడు లెకుండా తిరుగుతున్నారు కాబట్టి వాళ్ళు అంత పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ లీడర్లు అందరి ఫోన్లు ట్యాప్ చేసి అధికార దాహానికి బల్కె పోయారు. అహంకారంతో సాగింది బీఆర్ఎస్ పాలన. మేము ఆరుగురం ఉన్నప్పుడు మా గొంతు నొక్కారు. సభ మీ సొంతమా అని అడిగారు. ఇప్పుడు నేను అడుగుతున్న సభ మీ సొంతమా మరి.. వచ్చినప్పటి నుండి ఒకటే గొడవ. మీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఆ ట్కెమ్ ప్రజల కోసం కేటాయిస్తే చాలు అని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

## లంచగొండుల పాపం పేదలకు శాపం

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 26(నిఘా న్యూస్):** భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది.. ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్థుల భవనం ఒక్కసారిగా నేలమట్టం అయ్యింది. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారని అనుమానిస్తున్నారు. వెంటనే పోలీసులు బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. భవనం కింద చిక్కుకుని పలువురు మృతి చెందినట్లు సమాచారం. భద్రాచలం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్‌లో ఆరంతస్తుల మేర స్లాబ్ నిర్మాణం చేపట్టి వదిలేశారు. ఈ భవనం బుధవారం మధ్యాహ్నం హఠాత్తుగా కుప్పకూలింది. భవనం కూలిపోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పాత భవనంపైనే మరో నాలుగు అంతస్తులు నిర్మిస్తుండగా ప్రమాదం జరిగింది. నిర్మాణంలో లోపాల వల్లే ఘటన జరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. నిర్వాహకులు ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేపట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఐటీసీ నుంచి క్రేన్లు, పొక్లెయిన్లు రప్పిస్తున్నారు. కూలిన భవనం పక్కనే ఓ ఆలయం కూడా నిర్మిస్తున్నారు. నాశిరకం నిర్మాణం చేయడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని అంటున్నారు. ఓ పాతభవనంపై మరో నాలుగు అంతస్థుల కొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది పంచాయతీ సిబ్బంది నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తారని ప్రశ్నించడంతో అప్పటి నుంచి నిర్మాణం నిలిచిపోయింది. ఒకవేళ భవనం ప్రారంభోత్సవమై భక్తులు ఉండి ఉంటే పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగి ఉండేదని ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం పనులు జరుగుతున్న సమయంలో భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. అయితే భవన యజమాని భార్య చెబుతున్న ప్రకారం ఇద్దరు కూలీలు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే శిథిలిలాల కింద ఎంతమంది ఉన్నారనేది తొలగింపు తరవాత బయటపడనుంది. నిర్మాణంలో నాణ్యత లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నారు.



## జగన్‌ను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు: పేర్ని

**అమరావతి మార్చ్ 26 (నిఘా న్యూస్):** మాజీ సీఎం జగన్‌ను ఏదో రకంగా చేసి అరెస్ట్ చేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మాజీ మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాజీ సీఎం జగన్‌పై చేసిన విమర్శలను పేర్ని నాని ఖండించారు. ఎక్సైజ్ శాఖ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డిని బెదిరించి తప్పుడు స్టేట్‌మెంట్ తీసుకున్నారని ఆరోపించారు. తప్పుడు ఆధారాలతో కౌరవ సభలో ఏదో మాట్లాడితే తాము భయపడమని చంద్రబాబు సర్కార్‌పై మండిపడ్డారు.

## పార్లమెంట్‌లో నేడు ఛావా చిత్ర ప్రదర్శన

**న్యూఢిల్లీ మార్చ్ 26 (నిఘా న్యూస్):** మరాఠా పోరాట యోధుడు, ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ 'ఛావా' చిత్రాన్ని రూపొందించిన విషయం విదితమే. తాజాగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ లో ఛావా సినిమాను ప్రదర్శించాలని భావిస్తోంది.దేశంలోని ఎంపీలంతా చూడాల్సిన సినిమా అని,నేటి గురువారం ఎంపీలంతా రావాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## పాప వినాశనంలో అసాంఘిక కార్యక్రమాలు

**తిరుమల మార్చి 26(నిఘా న్యూస్):** తిరుమలలోని పాపవినాశనంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతుండడం వల్లే బోటింగ్ ట్రయిల్ రన్ చేశామని జిల్లా అటవీశాఖ అధికారి వివేక్ ప్రకటించడంతో కూటమి పాలనలో పవిత్ర, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంలో అసలేం జరుగుతున్నదో లోకానికి చాటి చెప్పినట్టైందని తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం. గురుమూర్తి పేర్కొన్నారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుమలలో పాపవినాశనం డ్యామ్‌కు ఎంతో ప్రత్యేకత, పవిత్రత వుందని ఆయన పేర్కొన్నారు. పాపాలను హరించేది కావడంతో ఆ డ్యామ్‌కు ఆ పేరు రావడంతో పాటు భక్తులు తాగడానికి ఆ నీటిని వినియోగిస్తారని ఎంపీ వెల్లడించారు. అలాంటి డ్యామ్‌లో బోటింగ్ ట్రయల్ రన్ చేపట్టడంపై అధికారులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా చెబుతూ, మొత్తానికి తిరుమల పవిత్రతను నాశనం చేయాలనే భావన కలిగిస్తున్నారని ఆయన వాపోయారు. వైసీపీ హయాంలో తిరుమల పుణ్యక్షేత్రంలో అపచారాలు జరిగిపోయాయని ముఖ్యంగా టీడీపీ, జనసేన నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ తదితరులు దుష్ప్రచారం చేశారని ఆయన గుర్తు చేశారు. అయితే సనాతన ధర్మ పరిరక్షణకే కట్టుబడి ఉన్నామని గొప్పలు చెప్పుకునే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, అటవీ అధికారి వివేక్ ప్రకటనపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత వుందని డిమాండ్ చేశారు. తిరుమలను ఏం చేయాలని అనుకుంటున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తిరుమల పాపవినాశనంలో ఇంత వరకూ ఎన్నడూ బోటింగ్ చేపట్టలేదని ఆయన గుర్తు చేశారు. అలాంటిది కూటమి పాలనలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగుతున్నాయని తిరుపతి జిల్లా అటవీ అధికారి వివేక్ ప్రకటించారంటే, పుణ్యక్షేత్రంలో పరిస్థితులు ఎంతగా దిగజారాయో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా తిరుమల పవిత్రతను పరిరక్షించాలని, భక్తుల మనోభావాలను గౌరవించి, అందుకు తగ్గట్టుగా నడుచుకోవాలని ఆయన విన్నవించారు.

## పార్టీ మారినోళ్లను మంత్రులను చేసిన బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి...

పరోక్షంగా బెట్టింగ్ యాప్స్ ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యానించారు.అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వ్యసనాలకు తెలంగాణలో తావులేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని కొందరు మాట్లాడుతున్నారు. ఏ చిన్నసంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. నడి బజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని రేవంత్ గుర్తు చేశారు. మహిళలపై జరిగిన అత్యాచారాల్లో 2020 లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది బాధితులపై సానుభూతితో ఉండి నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలి. కానీ ఇలాంటి ఆరోపణలు చేసి ప్రభుత్వంపై దురుద్దేశాన్ని ఆపాదిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని దురుద్దేశంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదని సీఎం స్పష్టం చేశారు. 15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తా.గజ్వేల్ శాసనసభ్యుడు వచ్చినా, ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తాం. మొన్న పద్మారావు తన నియోజకవర్గంలో సమస్యలపై కలిశారు. వెంటనే ఆదేశాలు ఇచ్చామని సీఎం తెలిపారు. మేం మంచిని మంచి అంటాం. చెడును చెడు అంటాం. మాకు చెడు ఆలోచనలు లేవు. మమ్మల్ని బదనాం చేస్తే మీరు మంచి వారు కాలేరన్నారు. హరీష్ రావును సూటిగా అడుగుతున్నా, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించాలా వద్దా రేడియల్ రోడ్లు వేయాలా వద్దా అభివృద్ధి కోసం భూములు సేకరించాలా వద్దా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలా వద్దా అని సీఎం ప్రశ్నించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి ఫామ్ హౌస్ లకు డైరెక్టు కాలువలు తీసుకెళ్లింది ఎవరు. ప్రతీది అడ్డుకోవాలనే కుట్ర ఏ రకంగా మంచిది, మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నాం.. మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం. మీ కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోం. అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి.పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి. ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదు. మల్లన్న సాగర్‌లో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కేసులు వేయించింది వాళ్లే, పార్టీలో చేర్చుకున్నది వాళ్లే అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆనాడు పార్టీ మారిన వాళ్లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినా ఉప ఎన్నికలు రాలేదు. గతంలోనే రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి. గతంలో ఆచరించిన సంప్రదాయాలనే ఇప్పుడు మనం ఆచరిస్తున్నాం. సభ్యులెవరూ ఆందోళన చెందొద్దు. ఏ ఉప ఎన్నికలు రావు.మా దృష్టి ఉప ఎన్నికలపై లేదు.మా దృష్టి రాష్ట్ర అభివృద్ధిపైనే అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపక్షానికి మేం సూచన చేస్తున్నాం. మీ పై మాకు ద్వేషం లేదు.. ప్రజలు మిమ్మల్ని ఎప్పుడో శిక్షించారు.. ఇక మీపై మాకు కోపం ఎందుకుని ఉంటుంది? ప్రభుత్వానికి సహేతుకమైన సలహాలు, సూచనలు ఇవ్వండి అని సూచించారు.

# మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక రెడీ

### తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం

### అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్ మార్చి 26 (నిఘా న్యూస్):** రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజ్కెన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే, నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని, ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన




మూడు గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని, ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీల్కైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్షను నిరూపించుకోవాలని పాల్వాయి హరీశ్ వ్యాఖ్యానించారు.కమిషన్ కె అంటే కాళేశ్వరం, కరెంటు కొనుగోళ్లు, కాకతీయ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చురకలంటించారు. శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.

# టిడిపి కార్యకర్తలకు కాంట్రాక్టు పనులు

### పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ప్రాధాన్యత

### ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే పులివర్తి నాని





**చంద్రగిరి, మార్చి 26 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలంలో బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు.ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్లస్టర్ ఇన్చార్జిలు,నాయకులు,కార్యకర్తలు,భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ టిడిపి పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు,ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు.ప్రతిపక్ష పార్టీ నాయకులు వల్ల ఇబ్బందులు పడ్డ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది మాసాలలో ఎక్కడా లేని విధంగా సుమారు 50నుంచి 60 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.ప్రతి గ్రామంలో టిడిపి పార్టీ కుటుంబ సాధికారిక సభ్యులను ఏర్పాటు చేసి,అందులో మహిళా కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తూ పంచాయతీలను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. మన పాలనలో కార్యకర్తలకే కాంట్రాక్టు పనులు ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు.రాష్ట్రానికి పరిశ్రమలు తెప్పిస్తూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రజా దర్బార్ లో పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ఉన్న చనువు వల్లే చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ,వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.చంద్రగిరి నియోజకవర్గంలో మహిళలకు ఏ సమస్య వచ్చినా,ముందుండి నేనున్నానని భరోసా ఇస్తూ మహిళలకు అండగా నిలుస్తున్న మహిళా నేత పులివర్తి సుధారెడ్డి అని తెలియజేశారు.

## సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**మౌలాలి, మార్చి 26 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామీ వారికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ అతిథులను శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, జంపాల్ రెడ్డి, మోర మల్లారెడ్డి, చారి, ఉల్లెమ్ బాలరాజు, నగేష్, మురళీ చారి, పూస రమేష్, నరేందర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో కారుణ్య నియామకాలు

### నియామక పత్రం అందజేసిన సిపి డా.అనురాధ




**సిద్దిపేట, మార్చి 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 8 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీముద్దీన్, కుమారునికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 8 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీముద్దీన్, కుమారుడు సయ్యద్ సోహెల్ పాషా కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవారీగా కారుణ్య నియామకాలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన బొజ్జల



**శ్రీకాళహస్తి, మార్చి 26 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బుధవారం శ్రీకాళహస్తిలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ నందు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి ఫిర్యాదులు వినతులు తీసుకోవడం జరిగింది. కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ప్రభుత్వమని, సమస్యలు పరిష్కరించడమే నా ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్ జయప్రకాష్ వినయ్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మార్చి 30న ఆనందోత్సవం అవార్డుల పంపిణీ



**రామంతపూర్, మార్చి 26 (నిఘా న్యూస్):** ఉగాది పండుగ పురస్కరించుకొని ఉగాది ఆనందోత్సవం పేరిట రామంతపూర్ ఆనంద్ జ్యోతి పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో విశేష సేవ అందించిన వారికి సేవ రత్న అవార్డుల ప్రధానోత్సవం మార్చి 30వ తేదీ సాయంత్రం శ్రీనివాసపురం కమిటీ హాల్ నందు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామంతపూర్, హబ్సిగూడ కార్పొరేటర్లు బండారి శ్రీవాణి, చేతన, కనిగిరి సత్యనారాయణ ప్రసాద్, పూర్వ విద్యార్థులు ఎస్ నవీన్ కుమార్ ,పి. కుమార్ యాదవ్, విజయ్ హాజరై అవార్డు గ్రహీతలకు అవార్డులు ప్రధానోత్సవం చేయనున్నారు.

### మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు




**పహాడీషరీఫ్, మార్చి 26 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో షాహినగర్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మన్సూర్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బిఆర్ఎస్ నాయకుడు బర్కత్ అలీతో పాటు స్థానికులు పాల్గొన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.

## తూప్రాన్ లో ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం





**తూప్రాన్, మార్చి 26 (నిఘా న్యూస్):** జగదభిరాముడు లోకాభిరాముడు శ్రీ సీతారామ చంద్రుల వారి కల్యాణ మహోత్సవానికి వేద బ్రాహ్మణులచే ముహూర్తం ఖరారు చేయడం జరిగింది. మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని రాములగుడి వద్ద బుధవారం కళ్యాణ మహోత్సవ సన్నాహక సమావేశాన్ని గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేశారు. చైత్ర శుద్ధ నవమి ఆదివారం వచ్చే నెల 6న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుగుతుందని పండితులు ఆత్రేయ శర్మ తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపల్ లోని వివిధ కుల సంఘాల పెద్దలు, పనిబాటల వారు, వ్యాపార వర్తక సంఘ నాయకులు, ప్రతినిధులు, కులాలకు మతాలకు అతీతంగా సమావేశంలో పాల్గొనడం జరిగింది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పనివార్లకు భక్తులకు పలువురు ప్రముఖులు అన్నదాన కార్యక్రమం, చల్లని నీటి సదుపాయాలను వివిధ సౌకర్యాలను దాతల ద్వారా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కళ్యాణ మహోత్సవంలో కుల సంఘాల వారు పని పాటల వారికి ముందుండి సహాయ సహకారాలను అందించాలని నవరాత్రి ఉత్సవాలను అద్భుతంగా కొనసాగించే విధంగా యువకులు దోహదపడాలని వారి అభిప్రాయాలను తెలిపారు. ఇందులో మున్సిపల్ కమిషనర్ గణేష్, కాంగ్రెస్ నాయకులు మామిళ్ళ కృష్ణ, మాజీ ఉప చైర్మన్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రవీంద్ర గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షులు, నాగరాజుగౌడ్, దుర్గరాజు యాదవ్, తాటి విఠల్, మన్నె శ్రీనివాస్, సర్గల నరసింహులు, గజ్జల బిక్షపతి, శ్రీనివాస్ గుప్తా, రామాలయ కమిటీ ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మసీదులకు ప్రభుత్వ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మల్లాపూర్, మార్చి 26 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మసీదులకు ఇఫ్తార్ విందు కోసం ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆరు మసీదులకు రంజాన్ సందర్భంగా ప్రభుత్వం తరఫు నుండి ఇఫ్తార్ విందు కోసం విడుదల చేసిన రెండు లక్షల రూపాయలను ముస్లిం పెద్దల సమక్షంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఎండి బాషిత్ ఖాన్, ఎండి అల్తాఫ్, ఎండి మునీర్, ఎండి అక్బర్, ఉస్మాన్ ఈ గని మసీద్ అధ్యక్షులు ఎండి జాకీర్ అలీ, మసీద్ ఈ జమాల్ అధ్యక్షులు ఎండి నయీమ్, జమా మసీద్ అధ్యక్షులు ఎండి హబీబ్ ఖాన్, జనరల్ సెక్రెటరీ ఎండి హఫీజ్, జమా మసీద్ ఈ అష్రఫ్ అధ్యక్షులు ఎండి హుస్సేన్, జనరల్ సెక్రెటరీ ఎండి ఖాసిం, మహమ్మదీయ మసీద్ అధ్యక్షులు ఎండి అక్బర్, ఈద్గా మసీద్ అధ్యక్షులు ఉమర్, ఇతర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## పేదల డాక్టర్ పెరుమాండ్లను కాంగ్రెస్ గుర్తించాలి

- రామకృష్ణకు సముచిత స్థానం కల్పించాలి
- కె.మ్యాక్స్ వైస్ చైర్మన్, డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



**వరంగల్, మార్చ్ 26 (నిఘా న్యూస్):** సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు ఉచితంగా,పేద వర్గాలకు తక్కువ ఫీజులతో నాణ్యమైన కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తూ పేదల డాక్టర్ గా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవిని కానీ, ఎమ్మెల్సీగా కానీ నియమించి సముచిత స్థానాన్ని కల్పించాలని కాకతీయ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ (కే మ్యాక్స్)వైస్ చైర్మన్,దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కే మాక్స్ సహకార సంస్థ ద్వారా పేదలకు విద్య,వైద్యం,ఆర్థిక,ఉపాధి రంగాలలో తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు.గడచిన అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి రామకృష్ణ కృషి చేశారని జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలు, ప్రజాప్రతినిధులు ఆయనకు పదవి రావడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే మాక్స్ సభ్యులు మాదాసి రాజు,మాదాసి నవీన్,బిరు లక్ష్మణ్, జన్ను శ్రీకాంత్, పోలెపాక అనిల్,మాదాసి సిద్ధార్థ, మాదాసి కౌశిక్ తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన కాంగ్రెస్ ఇంచార్జ్



**ఉప్పల్, మార్చి 26 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోకాట మధు రూ.60 వేలు,దెండి నరసింహారెడ్డి రూ.33, వేలు ఫాతిమా షబానా రూ.60,వేలు, కిరణ్ రూ.60 వేలు, క్రాంతి కిషోర్ రూ. 42 వేలు,సహారా బేగం రూ. 22 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండి రఫీక్, కాంగ్రెస్ యూనియన్ నాయకులు ప్రకాష్ రెడ్డి , రామంతపూర్ డివిజన్ వర్కింగ్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, లింగంపల్లి రామకృష్ణ, సందీప్, భాస్కర్, సాగ శ్రీధర్, సతీష్ గౌడ్, మహేష్ యాదవ్,ప్రశాంత్ రెడ్డి ,అమర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సమీక్ష సమావేశం



**గోకవరం, మార్చి 26 (నిఘా న్యూస్):** గోకవరం మండలం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వారి అధ్యక్షతన మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. సదరు సమావేశము నందు ఉపాధి హామీ పంచ ప్రాధాన్యతలు. పశువుల నీటి తొట్టెలు నిర్మాణం చేపట్టుట,ఫారం పాండు ల నిర్మాణం, పంట కాలువల పూడుకతీయుట, సాగునీటి చెరువుల పూడిక తీయుటకు సగటు వేతనం కనీసం 290 రూపాయలు వచ్చే విధంగా పని చేయించుట వంటి అంశాలపై క్షేత్రస్థాయి సహాయకులకు, సాంకేత సహాయకులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో భాగంగా ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబంలోని అర్హులైన యువతకు నైపుణ్యతతో కలిగిన పనులు( నర్సింగ్ , మెకానికల్, సి ఎల్ సి ఆపరేటింగ్ కంప్యూటర్ బేసిక్స్) యందు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి సదుపాయాలను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. రానున్న వేసవికాలంలో ఉపాధి పనులు చేయి పని ప్రదేశాలందు నీరు ,నీడ, గ్రామంలోని ఏఎన్ఎం ల ద్వారా ప్రథమ చికిత్స అవసరమైన కిట్లను సమకూర్చుకో వలసిందిగా క్షేత్రస్థాయి సహాయకులను ఆదేశించారు. సదరు సమావేశము నందు సాంకేతిక సహాయకులు, క్షేత్రస్థాయి సహాయకులు పాల్గొన్నారు.

## శివాలయం పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారం



**చిలుకానగర్, మార్చి 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ లోని శివాలయం పునర్నిర్మాణ మహోత్సవంలో కార్పొరేటర్ గీతతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ శివాలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తన సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం శివాలయం కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లాడుతూ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత డివిజన్లోని శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమానికి మొదటి స్లాబ్ కి కావలసిన పూర్తి కాంక్రీట్ ను ఇస్తున్నారు. అదేవిధంగా కార్పొరేటర్ గీత మొదటి స్లాబ్ కి కావలసిన స్టీల్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం అందించాలి

- జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, మార్చి 26 (నిఘా న్యూస్):** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. కేసుల్లో భాగంగా అవసరమైన కుల ధ్రువీకరణ పత్రం వీలైనంత త్వరగా జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చింతకుంట లోని అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, భగత్ నగర్లో కేటాయించిన స్థలానికి ప్రహరీ గోడ నిర్మించాలని సభ్యులు కోరారు. కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం కూడలి శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ అంశాలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ సభ్యులకు కోరగా ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను సంవత్సరం వారీగా వెల్లడించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేష్, డిటిడిఓ జనార్ధన్, బీఎండబ్ల్యూ పవన్ కుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, ఏసిపి వెంకటస్వామి పాల్గొన్నారు.




ఉప్పల్ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు ఆలేటి రమేశ్ కుమారుడు చిరంజీవి నిహాన్ష్ జన్మదిన వేడుకలు బుధవారం మల్లాపూర్ లోని స్వాగత్ కన్వెన్షన్ లో ఘనంగా జరిగాయి. వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై చిరంజీవి నిహాన్స్ ను ఆశీర్వదించారు.

-మల్లాపూర్, మార్చి 26 (నిఘా న్యూస్):

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టకు హాజరైన విష్ణువర్ధన్ రెడ్డి



**నందిగామ, మార్చ్ 26 (నిఘా న్యూస్):** మండలంలోని నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకున్న విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని స్వామీ వారిని కోరుకోవడం జరిగింది. నూతన దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శబరిమల దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కంఠారు రాజు వారు తంత్రి రావడం భక్తులకు ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,చేగు సుధాకర్, కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, మల్ చలం మురళి,చౌదరి గూడ మండల అధ్యక్షులు గడ్డమిది రాజు,బాల్ రెడ్డి, చెట్ల వెంకటేష్,బోయ అశోక్,రంగన్న గౌడ్, అనిల్ గౌడ్ స్వామీ, శ్రీనివాస్ చారి,శ్రీరామ్ రెడ్డి, బంటారం వెంకటేష్ గౌడ్,సుమన్ గౌడ్,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ హతాన్మరణం

### అనుమానాలు వ్యక్తపరిచిన పలు సంఘాలు



**రాజమండ్రి, మార్చి 26 (నిఘా న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలోని కొంతమూరు వద్ద ప్రముఖ క్రైస్తవ పాస్టర్ పగడాల ప్రవీణ్ హతాన్మరణం చెందారు. మంగళవారం ఉదయం ఆయన మృతదేహం మోటార్‌సైకిల్ పక్కన కనుగొనబడింది. పోలీసులు ఈ మరణాన్ని రోడ్డు ప్రమాదంగా ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే, వివిధ క్రైస్తవ సంఘాలు, కుటుంబ సభ్యులు ఈ మరణంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది యాజ్ఞాపూర్వక హత్య కావచ్చని వారు భావిస్తున్నారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## టిఎన్ టి యు సి డైరెక్టర్ గా తెలగంశెట్టి శ్రీను



**కోరుకొండ, మార్చి 26 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోరుకొండ మండలం కాపవరం మాజీ సర్పంచ్ తెలగం శెట్టి శ్రీనును టిఎన్టియుసి రాష్ట్ర డైరెక్టర్ గా నియమించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ జెండాను మో సినటువంటి శ్రీనుకు ఈ పదవిలో నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కారణమైనటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, టిఎన్టియుసి చైర్మన్ రఘురామకృష్ణ రాజుకు, అలాగే రాజనగరం టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అడ్డగూడూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా సతీష్ యాదవ్



**అడ్డగూడూరు, మార్చ్ 26 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో నూతంగా యుడబ్ల్యూజే 143 మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా మంటిపల్లి సతీష్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శిగా నీర్మాల వెంకటేష్,ఉపాధ్యక్షులుగా చిత్తలూరి సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు కడియం నాగయ్య, బాలెంల విద్యాసాగర్,కార్యదర్శిగా మార్త రమేష్, సహాయ కార్యదర్శి పెకడపల్లి శివకుమార్, సంయుక్త కార్యదర్శి చింత సుధాకర్, కార్యవర్గ సభ్యులు, చిన్నం వెంకన్న,పనుమటి సైదులు, మందుల నర్సయ్య,నిర్మల సందీప్, బాలెంల పరుశురాములు, బాలెంల కళ్యాణి దుర్గయ్య లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ తనను మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల కు, మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై జర్నలిస్టుల సమస్యలపై తన వంతు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# క్యాతంపల్లి, బాపనపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు






**నారాయణపేట, మార్చ్ 26 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం క్యాతంపల్లి బాపనపల్లి గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్ రైతు చట్టాలు, సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి, చట్టపరమైన హక్కులను నిర్వహించడానికి 1987 చట్టపరమైన సేవల అధికార చట్టం ప్రకారం జాతీయ న్యాయ సేవల అథారిటీ) ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ, ఏర్పాటు చేయబడిందని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్, సీనియర్ అడ్వకేట్ కాలప్ప మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు ఉంటాయని తెలిపారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. రైతులు సమగ్ర వ్యవసాయం పై దృష్టి పెట్టాలని చిన్న సన్న కారు రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు చేపలు పట్టుపురుగులు ఇతర పెంపకం చేపడితే కచ్చితంగా భూసారాన్ని కాపాడు కోగలము అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం వల్ల రైతుకు ఒకదానిలో నష్టపోయిన మరొకదానిలో రాబడి వచ్చి ఆర్థికంగా నిలబడే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తగిన రసీదులు తీసుకున్నట్లు ఆయితే నష్టం జరిగినప్పుడు సంబంధిత కంపెనీలపై నష్టపరిహార దావాలు వేసుకోవచ్చని తెలిపారు. జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చని సూచించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలు ఉచిత న్యాయాన్ని పొందవచ్చుఅన్నారు. అక్షరాస్యత చట్టపరమైన అవగాహన, ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యావసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ రసీదులను జాగ్రత్తపరచుకొని తమను తాను కాపాడుకోవాలని తెలిపారు.

# దంతాల శుభ్రతతోనే ఆరోగ్యం

### దంత వైద్య నిపుణులు డా.రేవత్ వ్యాస్



**హైదరాబాద్, మార్చి 26 (నిఘా న్యూస్):** దంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే దంతాలు ఆరోగ్యంగా ఉంటాయని దంత వైద్య నిపుణులు డాక్టర్ రేవత్ వ్యాస్, దంత వైద్య నిపుణులు డాక్టర్ ఉషశ్రీ వెల్లడించారు. ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని వారు మాట్లాడుతూ దంతాల ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్య విభాగంలోని ఓపి వైద్య విభాగంలో రోజుకు 60 నుంచి, 80 మంది వరకు ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా నెలలో 40 నుండి 60 మంది వరకు దంత సమస్యలు ఉన్న ప్రజలకు తదితర శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని వివరించారు. దంతాలను ప్రతి దినం ఉదయం రాత్రికి శుభ్రం చేసుకోవాలని వెల్లడించారు. అదేవిధంగా ఆరు నెలలకు ఒకసారి దంత వైద్య నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. తీపి పదార్థాలతో దంతాలపై చెడు బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. కావున తీపి పదార్థాలు తగ్గించడం మంచిదని హితబోధ చేశారు. గర్భవతులు గా ఉన్నప్పుడు దంత శస్త్ర చికిత్సలు చేసుకోవడం ఆరోగ్యానికి సురక్షితం కాదని సూచించారు. గర్భిణీ స్త్రీలకు దంతాలకు అనారోగ్య సమస్యలు మొదలైనప్పుడే దంత వైద్య నిపుణులను సంప్రదిస్తే ప్రాథమిక దశలోనే ప్రాథమికంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమావళి పాటించాలని, పోషక విలువలు కలిగిన ఆహారం సమతుల్యంగా భుజించాలని కోరారు.

# ఘనంగా కామ్రేడ్ ధర్మభిక్షం వర్ధంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కీత పనివాళ్ల సంఘం వ్యవస్థాపక కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని దర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా బుధవారం సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ , రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పాల్గొని ధర్మబిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూ పోరాటం ద్వారా వందలాది ఎకరాల సాగు భూమిని పేదలకు పంచిన నాయకుడు, తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని జైలు జీవితం అనుభవించిన కమ్యూనిస్టు యోధుడు, పేద విద్యార్థులకు స్వచ్ఛందంగా హాస్టల్ నిర్వహించిన ధర్మ బిక్షం సేవలు ఎన్నటికీ మరువబోమని నాటికి నేటికీ ఏనాటికైనా ప్రజల మనిషిగా పేరుపొందిన ఆదర్శప్రాయుడని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ పాల్గొని తన ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, కాటి అరుణ, వట్టి నవనీత, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు తైలి మధు, మండల పార్టీ నాయకులు పొన్నాల యాదగిరి, ఆమనగంటి వెంకన్న, డౌల రాములు, పుల్లయ్య, నిరంజన్, నాగవల్లి, యాదగిరి, సాయిలు, చందన, సుజాత, సైదులు,వీరేష్, రవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ, మంచినీళ్ల చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

### పోలీసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం పట్ల జ్యోతుల నెహ్రూ ప్రశంసలు



**జగ్గంపేట, మార్చి 26 (నిఘా న్యూస్):** జగ్గంపేట కూడలిలో గల పోలీస్ స్టేషన్ పక్కన జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసవి కాలం మొత్తం బాటసారులకు, ప్రయాణికులకు మజ్జిగ, చల్లని మంచినీళ్లు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ను జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సైలు రఘునాథరావు, శివ నాగబాబు, సతీష్ మంచి కార్యక్రమం తీసుకున్నారని వేసవికాలంలో ఎండ వేడిని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరికి మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేసేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ఆయన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, పైడిపాల సూరిబాబు, మండపాక అప్పన్న దొర, తొట్టిపూడి నాగేశ్వరరావు, దేగల సత్తిబాబు, నంద చిరంజీవి, చందక శంకర్, గుమ్మల్ల అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన పొల్యూషన్ అధికారులు

### రాంకో సిమెంట్ కంపెనీ కాలుష్యంతో పాడవుతున్న పంట



**కొలిమిగుండ్ల, మార్చి 26 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న పంట పొలాలను పొల్యూషన్ అధికారి ఈ ఈ కిషోర్ రెడ్డి బుధవారం రైతులతో కలిసి పరిశీలించారు. కొలిమిగుండ్ల కలవటాల గ్రామానికి చెందిన రైతులు రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ నుండి తమ పంట పొలాలపై దుమ్ము ధూళి పడి తమ పంటలు దెబ్బతింటున్నాయని పొల్యూషన్ అధికారులకు రైతులు చాలాసార్లు ఫిర్యాదు చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు పొల్యూషన్ అధికారులు రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ నుండి వచ్చిన దుమ్ము ధూళి పడిన పంట పొలాలను పొల్యూషన్ అధికారి కిషోర్ రెడ్డి పరిశీలించారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి ఒక నివేదిక తయారు చేసి పంపిస్తానని పొల్యూషన్ అధికారులు అన్నట్లు బాధిత రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి, ఆర్ఐ వరలక్ష్మి, వీఆర్వో ప్రసాద్ రెడ్డి, రైతులు పుల్లయ్య, నాగేశ్వర్ రెడ్డి, పెద్దయ్య, శ్రీకాంత్ రెడ్డి, మీర్జాపురం వేణుగోపాల్ రెడ్డి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీలు నియమాల కమిటీ, ఎథిక్స్ కమిటీ, పిటిషన్ల కమిటీ, ప్రివిలేజెస్ కమిటీ, ప్రభుత్వ హామీల కమిటీల ఏర్పాటు అనంతరం అమరావతి అసెంబ్లీలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన జరిగిన మొదటి సమావేశంలో పాల్గొన్న ఎథిక్స్ కమిటీ మెంబెర్ రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ.

-జగ్గంపేట, మార్చి 26 (నిఘా న్యూస్):

## ముగిసిన షాపింగ్ కాంప్లెక్స్ వేలంపాట

### ఏడాది ఒకసారి వేలంపాటతో విసిగిపోతున్న వ్యాపారులు



**గన్నేరువరం, మార్చి 26 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ 17 షెటర్లు, కూరగాయల మార్కెట్ కోసం బుధవారం ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో పలువురు గ్రామస్తులు వ్యాపారులు పాల్గొని షెటర్లను దక్కించుకున్నారు. పాత కిరాయికి 10 శాతం అదనంగా జమచేసి వేలంపాట నిర్వహించగా వ్యాపారులు పోటీపడి దుకాణాలు దక్కించుకున్నారు. ప్రతి ఏడాదికి ఒకసారి వేలంపాట నిర్వహించడంతో షట్టర్లు దక్కించుకొని, వ్యాపారం మొదలుపెట్టిన వారు మరో సంవత్సరం వేరొకరికి షట్టర్ దక్కడంతో దుకాణాలు తరలించడానికి నానా పాట్లు పడుతున్నారు. ఏడాదికి ఒకసారి కాకుండా కనీసం ఐదు సంవత్సరాలకు ఒకసారి వేలంపాట నిర్వహించాలని, వ్యాపారస్తులు డిమాండ్ చేశారు.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా నిలిచిన టి.హెూత్రిశ్రీ

### విద్యార్థిని సన్మానించిన కేఎంఎం ఇంజనీరింగ్ యాజమాన్యం




**చంద్రగిరి, మార్చి 26 (నిఘా న్యూస్):** జేఎన్టీయూఏ అనంతపురం ఆధ్వర్యంలో జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కలికిరి లో జరిగిన 12వ ఇంటర్ కాలేజియేట్ గేమ్స్ మీట్-2025 లో తిరుపతి కె.ఎం.ఎం ఇంజనీరింగ్ కళాశాలకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థిని టి. హెూత్రిశ్రీ. బ్యాడ్మింటన్ మహిళా విభాగంలో సింగిల్స్ మరియు డబుల్స్ రెండింటిలోనూ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి ఛాంపియన్‌గా నిలిచింది. కేఎంఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థిని అయిన హెూత్రిశ్రీ ఈ విజయంతో తన కాలేజీకి మాత్రమే కాకుండా, తిరుపతి ప్రాంతానికి కూడా గొప్ప గౌరవాన్ని తెచ్చింది. ఆమె ప్రతిభను గుర్తించి కాలేజీ మేనేజ్‌మెంట్ బుధవారం ప్రత్యేకంగా సన్మానించింది. డబుల్స్ విభాగంలో హెూత్రిశ్రీతో జతకట్టి అద్భుత ఆటతీరును కనబరిచి విజేతగా నిలిచిన గురుపూజిత కూడా ప్రశంసలు అందుకుంది.

## వేసవికాలంలో.. దొంగతనాలపై అవగాహన కల్పించిన సీఐ



**వలిగొండ, మార్చి 26 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బుధవారం రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు వేసవి కాలంలో దొంగతనాల నివారణ గురించి ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి సమయాలలో ఆరు బయట నిద్రించేటప్పుడు ఒంటిపై విలువైన ఆభరణాలు ధరించకూడదని, ఊరికి వెళ్లే సమయాలలో ఇంటిలో విలువైన వస్తువులు, ఆభరణాలు,నగదు ఉంచకూడదని, బ్యాంక్ లాకర్ లో లేదా భద్రమైన చోట దాచుకోవాలని అన్నారు. ఇంటిలో సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకొని డివిఆర్ ని రహస్య ప్రదేశాలలో భద్రపరచుకోవాలని సూచించారు. ఎవరి మీదనైనా అనుమానం వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 100 /112 కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. బ్యాంక్ అకౌంట్, ఎటిఎం కార్డు ,ఓటిపి వివరాలు ఎవరికీ చెప్పొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవలిగొండఎస్సై.వి.యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న వ్యాపారస్తులకు జరిమానాలు



**తూప్రాన్, మార్చి 26 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ రఘువరన్ సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వ్యాపార సముదాయాలపై తనిఖీలు నిర్వహించారు. ఇట్టి తనిఖీలలో భాగంగా హై ఫై కర్రీ పాయింట్ యందు రెండు కిలోల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనపరచుకొని వెయ్యి రూపాయల జరిమాన విధించటం జరిగింది. ఈ తనిఖీల్లో మేనేజర్ రఘువరన్, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ భాస్కర్, ఎన్విరాన్మెంట్ మధు, వార్డు ఆఫీసర్లు, ఉన్నారు.



బాగ్ అంబర్ పేట్ డివిజన్లోని బతుకమ్మ కుంట చెంచు బస్తీలో రూ.15 లక్షలతో అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని పునర్ నిర్మించారు. బుధవారం దేవాలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి, బస్తివాసులు పాల్గొన్నారు.


*-అంబర్ పేట్, మార్చ్ 26 (నిఘా న్యూస్):*

## కానరాని హెచ్చరిక బోర్డులు: డివైడర్ ను డి కొట్టిన లారీ



**అశ్వారావుపేట, మార్చ్ 26 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం, భద్రాచలం రోడ్డులో సెంట్రల్ లైటింగ్ విస్తరణలో భాగంగా రోడ్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో డివైడర్ ను లారీ డికొట్టింది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనచోదకులు అంటున్నారు. తదితర ప్రాంతాల నుంచి వాహనాలు ఈ రోడ్లపై వస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరారు.

## డెలివరీ బాయ్ పై దాడి వీడియో వైరల్



**విశాఖపట్నం, మార్చి 26 (నిఘా న్యూస్):** విశాఖ ఆక్సిజన్ టవర్ లో డెలివరీ బాయ్ అనిల్ పై దాడి వ్యవహారంలో సీసీ కెమెరా విజువల్స్ వెలుగులోకి వచ్చాయి అందుకు సంబంధించిన వివరాలు బుధవారం వైరల్ అవుతున్నాయి. ఓనర్ ప్రసాద్ డెలివరీ బాయ్ అనిల్ పై అత్యంత పాశవికంగా వ్యవహరించారు. డెలివరీ బాయ్ ని బయటకు వెళ్లకుండా ప్లాస్టిక్ పైప్ తో విచక్షణారహితంగా దాడి చేశాడు.డెలివరీ బాయ్ ను బట్టల విప్పించి అండర్ వేర్ మీద గేట్ బయటకు పంపించాడు.

## లార్డ్స్ స్కూల్లో ప్రైమరీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ




**బాలాపూర్, మార్చ్ 26 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్ ఎన్ రెడ్డి నగర్ లోని లార్డ్స్ పాఠశాలలో క్రీడో ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ప్రయోగాలు, ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన, ఆసక్తి కలుగజేసే పద్ధతి వల్ల నేర్పిన విద్య ఎప్పటికీ మరచిపోరని అందుకే లార్డ్స్ విద్య సంస్థలు ప్రీ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానం ( క్రీడో)ను అవలంబిస్తుందని తెలియజేశారు. చిన్నారులను తమ పాఠశాలలో అన్ని విధాల ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాలలో నేర్పే చదువును చూస్తే పిల్లల భవిష్యత్తు మీద సంపూర్ణ నమ్మకం కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చూపిన ప్రతిభా పాటవాలను లార్డ్ స్కూల్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ ఎస్ కిషన్ రావు, ఇంచార్జ్ ప్రియాంక, ఉపాధ్యాయులు కొనియాడారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**ధర్మపురి, మార్చి 26 (నిఘా న్యూస్):** నియోజకవర్గం లోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన నేరువట్ల నవీన్(29) మద్యానికి బానిసయ్యాడు.కుటుంబ సభ్యులు ఎంత చెప్పినా వినకుండా మద్యం అతిగా సేవిస్తూ కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో అతని భార్య,ఇద్దరు పిల్లలు అతడిని వదిలి వెళ్ళిపోయినారు. నవీన్ మద్యానికి బానిసై తన జీవితం పై విరక్తి చెంది పురుగుల మంది తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. మృతుని తమ్ముడు ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శీలం లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

# ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించండి

### ఆర్టీవోకు వినతి పత్రం అందజేసిన జక్కంపూడి విజయ లక్ష్మి



**కోరుకొండ, మార్చి 26 (నిఘా న్యూస్):** రోజువారి కష్టార్జితంపై ఆధారపడి జీవిస్తున్న ఆటో కార్మికుల సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం రాజ మహేంద్రవరం ఆర్టీవో కార్యాలయం నందు ఆటో కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులతో కలిసి నూతన బ్రేకు విధానంలో ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని వాటిని సవరించి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని జక్కంపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆర్టీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఆటో,కారు డ్రైవర్ల సంక్షేమానికి అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్రెడ్డి పెద్దపీట వేశారని, ఏటా వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకోవడం జరిగిందన్నారు. నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వము ఆటో కార్మికులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోగా వారిని మరింతగా ఇబ్బంది పెడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రవాణా రంగంలో నూతన విధానంలో భాగంగా ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేసే విధానాన్ని ప్రైవేట్ ఏజెన్సీ అప్పగించడంతో కొత్త సమస్యలు వస్తున్నాయని, దీని వల్ల ఆటో కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని, రవాణా రంగంలో ప్రైవేటీకరణను తొలగించి,నూతన బ్రేకు విధానంలో మార్పులు చేసి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని జక్కంపూడి విజయలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు అడపా వెంకటరమణ అడపా అనిల్ ,వై కే ఎల్,కేఎల్ఎన్ రెడ్డి, కోడి కోట,టాటా మ్యాజిక్ సూరిబాబు,వై జంక్షన్ ఊడుగుల ఉమా శ్రీను, గవర కోటి జగ్గారావు, ప్రకాశంనగర్ పాలూరి శ్రీనివాస్, ఆటో స్టాండ్ షేక్ బాజీ,సాకెట్ సూరిబాబు, మురళీకృష్ణ రమణ, తాడితోట నవీన్ కుమార్, చిన్నం శ్రీను,కొట్టేటి రమణ నల్లమందు సందు త్రినాధ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి





**పెబ్బేరు, మార్చి 26 (నిఘా న్యూస్):** అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం వద్ద ఉన్న ఏబీడీ లిక్కర్ కంపెనీ వద్ద జరిగింది. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మద్దిలేటికి వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన అంగన్ వాడి కార్యకర్త ఆయా మనెమ్మ (34)కు గత ఐదు సంవత్సరాల నుంచి వివాహేతర సంబంధం ఉండేది. ఈ క్రమంలో మంళవారం రాత్రి వారిద్దరు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం ఏబీడీ లిక్కర్ కంపెనీ పరిసర ప్రాంతాల్లో శారీరకంగా కలుసుకున్నారు. అయితే మనెమ్మ ఫుల్లుగా మద్యం తాగి అతడి దగ్గరికి వచ్చింది. శారీరకంగా కలిసి ఉన్న సమయంలో ఎక్కిళ్లు పట్టి నురగలు కక్కుతూ మనెమ్మ సోయి లేకుండా పడిపోయింది. చనిపోయిందని గమనించిన ప్రియుడు మద్దిలేటి భయాందోళనకు గురై రాత్రి 12.30 గంటల ప్రాంతంలో పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చి లొంగిపోయాడు. పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని మనెమ్మ శవాన్ని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఉదయం కొత్తకోట సీఐ రాంబాబు,ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డిలు క్లూస్ టీంతో ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం మనెమ్మ కుటుంబ సభ్యులను పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారణ చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతామని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# కామ్రేడ్ మచ్చ హనుమంతరావు వర్ధంతి వేడుకలు

### హాజరైన సిపిఐ జిల్లా నేతలు బెదవాడ రవిబాబు మందడపు రాణి



**మధిర, మార్చి 26 (నిఘా న్యూస్):** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అజరామరమైన పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి అన్నారు. బుధవారం మండల పరిధి మల్లవరం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ మచ్చ హనుమంతరావు 27 వ వర్ధంతి వేడుకలు సిపిఐ మల్లారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మచ్చ హనుమంతరావు స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా మచ్చా హనుమంతరావు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెజవాడ రవి బాబు, మందడపు రాణి మాట్లాడుతూ,అమరజీవి కామ్రేడ్ మచ్చా హనుమంతరావు ఈ ప్రాంత ప్రజా సమస్యలపై పోరాడుతూనే పార్టీ ప్రజా సంఘాల బలోపేతం కోసం అనునిత్యం పరితపించేవాడన్నారు. మచ్చ హనుమంతరావు మల్లారం గ్రామ సర్పంచ్ గా గ్రామానికి అనేక సేవలు అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ, సిపిఐ జిల్లా నాయకులు ఎం.ఏ రహీం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్,మచ్చ వెంకటేశ్వరరావు, పద్మ, మల్లారం సిపిఐ గ్రామ శాఖ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ధర్మబిక్షం వర్ధంతి వేడుకలు



**రామన్నపేట, మార్చి 26 (నిఘా న్యూస్):** రామన్నపేట పట్టణ కేంద్రంలో గీతపనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గౌడజాతికి తన జీవిత కాలాన్నే అంకితం చేసిన బొమ్మగాని ధర్మబిక్షం 14వ వర్ధంతిని రామన్నపేట మండల గౌడసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని గీతపనివారల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎర్ర రమేష్ గౌడ్, సర్ధార్ సర్వాయి పాపన్న సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి గౌడ్,గీత పనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2011 మార్చి 26న ధర్రబిక్షం మరణించారని 14సంవత్సరాలు గడిచినా కూడా వారు కళ్ళ ముందు ఉన్నట్టే ఉందని, ఇంకా 400 సంవత్సరాలైనా గౌడజాతి ధర్మబిక్షం గని, వారి త్యాగాన్ని, వారి గౌడులకు చేసిన సేవలను, చేసిన చట్టాలను మర్చిపోదని వారు అన్నారు. 1957 లో గీతపనివారల సంఘం ఏర్పాటు చేసి గీతపనివారల సమస్యలపై అలుపులేని పోరాటాలు చేసారని, 50 ఏండ్లకే ఫించను, ప్రతీ సొసైటీకి 5 ఎకరాల భూమిని తాటిచెట్లపెంపకానికి ఇవ్వాలనే చట్టాన్ని, ప్రమాదవశాత్తు తాటిచెట్టు ఎక్కి పడిపోతె వికలాంగులైనా, చనిపోయినా ఎక్స గ్రేషియో ఇవ్వాలని ఆరోజుల్లోనే ప్రభుత్వాలతో కొట్లాడి సాధించారని తెలియజేసారు. వారు కొట్లాడి తెచ్చిన చట్టాలలో ప్రతీ సొసైటీకి 5 ఎకరాల భూమి పూర్తిగా అమలు కాలేదని, కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేసి ప్రతీ సొసైటీకి 5ఎకరాల భూమిని తాటిచెట్ల,ఈతచెట్ల వనం పెంపకానికి ఇవ్వాలని, కాలయాపన చేసే మెడికల్ బోర్డును ఎత్తివేయాలని,మోటారు వెహికల్స్ ప్రతీ గీతవృత్తి దారులకు ఇవ్వాలని అన్నారు. వర్ధంతి వేడుకలలో గీత పనివారల నాయకులు బాలగోని మల్లయ్య, సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేష్, బత్తుల సత్తయ్య, బోయపల్లి మల్లేషం, వీరమళ్ళ ముత్తయ్య, భూపతి నర్సింహ్మా, బాలగోని గణేష్, గోపగోని మల్లయ్య, బాలగోని స్వామి, నోముల వెంకటేష్, ఆకిటి స్వామి, వీరమళ్ళ నర్సింహ్మా, చెరుకు శివరాజ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరులో ఇఫ్తార్ విందు

### కాంగ్రెస్ యువ నాయకులు వనం మల్లేష్ యాదవ్



**పెబ్బేరు, మార్చి 26 (నిఘా న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సమరయస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ నాయకులు వనం మల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామంలో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ యువ నాయకులు వనం మల్లేష్ యాదవ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన.. అనంతరం ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మత సామారాస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మౌలానా, ఖయ్యూం, బషీర్, శ్యాంసుందర్, మేకల మురళి యాదవ్,రమేష్ యాదవ్, సురేష్, సాయి సాగర్, తరుణ్,మహేష్ యాదవ్, రామకృష్ణ, మూర్తి, గట్టు యాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాబు రెడ్డి నగర్ లో కార్పొరేటర్ పర్యటన

### బీజేపీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, మార్చి 26 (నిఘా న్యూస్):** డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ జరుపుతూ వాటిని పరిష్కరించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని బాబు రెడ్డి నగర్ లో పర్యటిస్తూ అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా తయారయ్యిందని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి వచ్చిందని తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. అసంపూర్తి పనుల వల్ల డ్రైనేజ్ పొంగి పొర్లుతున్నాయని తక్షణమే పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరసింహమూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ హరీష్, జలమండలి అధికారి లోక్నాథ్,పార్టీ నేతలు రమేష్ రెడ్డి, సెంట్రింగ్ శంకర్, మధుసూదన్,రావుల భాస్కర్, తలారిచిన్న, స్థానికులు పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, మార్చ్ 26 (నిఘా న్యూస్):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ కోరారు. బుధవారం ఆయన, కాలనీ వాసులతో వెళ్లి, మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ రాజును కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఉప్పరి గూడ పిట్టల బస్తీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, సత్య నారాయణ, సంపత్ రావు, కిషోర్ కాలనీ వాసులు నరేష్, జ్ఞానేశ్వర్, రవీందర్, రవి రాజ్, రాజేందర్, సతీష్ , సుమన్, ప్రేమ్, యుగేష్, రాజేష్, చిన్నా, లఖన్, విక్రమ్, రాజా, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చిలకలగండి ముత్యాలమ్మ జాతర




**అశ్వారావుపేట, మార్చ్ 26 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం, వినాయకపురంలో శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి వార్సిక జాతర మహోత్సవం ఈ నెల 27వ తేదీ నుండి 31వరకు నిర్వహించన్నున్నట్లు ఆలయ చైర్మన్, ధర్మ కర్తల మండలి ఆర్థిక సిబ్బంది నరాల శ్రీనివాసరావు,ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిఏటా వలే ఈసారి కూడా ఘనంగా జాతర జరుపబడుతుందని ,గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు వేలాది తరలివచ్చి జాతరను తిలకించాలని కోరారు. 27న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అవతారం, 28న శ్రీ మావుళమ్మ అమ్మవారి అవతారం, 29న శ్రీ నూకాలమ్మ అమ్మవారి అవతారం, 30న శ్రీ కుంకుళమ్మ అమ్మవారి అవతారం, 31న శ్రీ తలుపలమ్మ అమ్మవారి అలంకరణ రాత్రి నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర ముగుస్తాయని చెప్పారు.

## బడంగ్ పేటలో ఇఫ్తార్ విందు



**బాలాపూర్, మార్చ్ 26 (నిఘా న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని పీసీసీ కార్యదర్శి, యెల్మేటి అమరేందర్ రెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లాపూర్ లో మైనారిటీ నాయకుడు సయ్యద్ అఫ్జల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జల్పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అహ్మద్ సాది, వైస్ చైర్మన్ యూసఫ్ పటేల్, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, సిఐ సుధాకర్, ఎస్ఐ శ్రీనివాస్, నాయకులు అచన శ్రీనివాస్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు రోగుల పట్ల సానుభూతితో వ్యవహరించాలి

**తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి, మార్చి 26 (నిఘా న్యూస్):** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరియు సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గత ప్రభుత్వంలో పేరుకు పోయిన ఉద్యోగుల బకాయిలు దాదాపు 25 వేల కోట్లు కూటమి ప్రభుత్వం 7,230 కోట్లు ఇప్పటికే చెల్లించిందని మిగిలిన బకాయిలను కూడా ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే చెల్లిస్తుందని ఆయన చెప్పారు. ప్రతి ఉద్యోగి ఆనందంగా ప్రశాంత వాతావరణంలో మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవచేసేలా ప్రభుత్వం చూస్తుందని ఆయన తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఏపి హంస అసోషియేషన్ కు మెడికల్ కాలేజి ఆవరణలో కేటాయించిన భవనాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. అలాగే భవన ఆవరణాన్ని ఆయన పరిశీలించారు. పాత భవనం కావడంతో మరమ్మత్తులు చేయాల్సి ఉందని ఏపిఎంఎస్ఐడిసి అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 20 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసనట్లు అధికారులు ఆయనకు వివరించారు. ఏపి హంస అసోషియేన్ ప్రతినిధులు తమకు ప్రత్యేకంగా కార్యాలయం కావాలని కోరడంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వారికి భవనాన్ని కేటాయింపు జరిగేలా చూసినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మెడికల్ సిబ్బంది తమ చిన్న చిన్న అవసరాలు తీర్చుకోవడానికే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే సిబ్బందికి ఈ భవనం ఎంతో ఉపయోగంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిధులే కాకుండా దాతల నుంచి విరాళాలు సేకరించి త్వరగా మరమ్మత్తులు పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపి హంస ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాజా, సెక్రటరీ టాటా బాయి, కోశాధికారి ఇమ్రాన్, తిరుపతి సిటీ అధ్యక్షులు సురేంద్ర, సెక్రెటరీ ముని రాజా, ట్రెజరర్ శాంతకుమార్, కార్యవర్గ సభ్యులు, ఎన్డీఏ నాయకులు మహేష్ యాదవ్, రాజా రెడ్డి, హెచ్ డి ఎస్ సభ్యులు బండ్ల లక్ష్మీపతి, కెఎంకె లోకేష్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, జానకిరామి రెడ్డి, ఉదయ్, ఆళ్వార్ మురళీ, శ్యామలాదేవి, హేమంత్ కుమార్, రాజేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన పేరుతో రియల్ ఎస్టేట్ దందాలు

**కేటీఆర్ సైన్యంతో ఎలాంటి సంబంధం లేదన్న కేటీఆర్**

**బిజెపి మండల అధ్యక్షుడు అంజా గౌడ్**



**ముస్తాబాద్, మార్చి 26 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేరుగు అంజా గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ సేన పేరుతో రియల్ ఎస్టేట్ దందాలు. కేటీఆర్ సైన్యం అంటూ చెప్పుకునే వాళ్లతో నాకు ఎలాంటి సంబధం లేదని స్వయంగా కేటీఆర్ గతంలో ప్రకటించారని పేర్కొన్నారు. ఒకప్పుడు కేకే ఇప్పుడు కేటీఆర్ సేన పేరుతో కొందరు గుర్తింపు లేని వారు చలామణి అవుతున్నారని వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసమే బాగా నటిస్తున్నారని తెలిపారు. కేటీఆర్ ను ఆనాడు విమర్శించిన వాళ్లకు ఈనాడు దేవుడు ఎలా అయ్యాడని ప్రశ్నించారు. పబ్లిసిటీ కోసం, వెకిలి చేష్టలు చేస్తే అన్నీ రాజకీయ పార్టీలు మీ వ్యవహార శైలిని గమ నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ మండల ప్రధాన కార్యదర్శులు సౌల్ల క్రాంతి కుమార్, బాధ నరేష్, చిట్నేని శ్రీనివాస రావు, మేంగని మహేందర్, గుండవెని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి



**హిమాయత్ నగర్, మార్చ్ 26 (నిఘా న్యూస్):** రంజాన్ పండుగను పురస్కరించుకొని ముందస్తుగా నగరంలో పలు ప్రాంతాలలో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేస్తారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి హిమాయత్ నగర్ డివిజన్లో హిమాయత్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఖిల్ అహ్మద్, కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ లీడర్ జక్కీ హుస్సేన్, నవాబ్ ముజాహిద్ అలంఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దీనికి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి, హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, కార్పొరేటర్ విజయ రెడ్డి, నిరంజన్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఊట్ల ఆశయ సాధనకు పునరంకితం కావాలి



**మధిర, మార్చి 26 (నిఘా న్యూస్):** దివంగత కమ్యూనిస్టు నేత ఊట్ల శ్రీనివాసరావు ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు పునరంకితం కావాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ అనుబంధ రైతు సంఘం మండల కార్యదర్శి చావా మురళీకృష్ణ పిలుపునిచ్చారు. తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా సమాజ మార్పు కోసం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాల కార్యక్రమాల్లో ఊట్ల శ్రీనివాసరావు ముందుండే వారన్నారు. మండల పరిధి మడుపల్లి గ్రామంలో బుధవారం ఊట్ల శ్రీనివాసరావు వర్ధంతి సందర్భంగా నేతలు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఊట్ల కొండలరావు చావా మురళీకృష్ణ మాట్లాడుతూ, సజామం పట్ల అవగాహన కలిగి అభ్యుదయ భావజాలంతో తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలో పనిచేసిన అమరజీవి ఊట్ల శ్రీనివాసరావు ధన్యుడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, అన్నవరపు సత్యనారాయణ, జల్లా బ్రహ్మం, ఊట్ల పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్ కేసర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



**ఘట్ కేసర్, మార్చి 26, (నిఘా న్యూస్):** ఘట్కేసర్ మున్సిపాలిటీ కేంద్రంలోని జామా మసీదులో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బుధవారం సాయంత్రం పాల్గొన్నారు. ముందుగా మసీదులో నమాజ్ చేసి ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఒక్కపొద్దును విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ ముస్లిం భాయి భాయి అంటూ అందరూ కలిసిమెలిసి ఉంటు ప్రతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. హిందూ ముస్లిం తేడా లేకుండా అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండాలని ఆయన సూచించారు. ఒకసారి ఎంపీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన మీ అందరికీ నేను ఎల్లవేళలా రుణపడి ఉంటానని మీకు ఏ కష్టం వచ్చినా నేను ఆ కష్టాన్ని తీర్చడంలో ముందు ఉంటానని సందర్భంగా ముస్లిం సోదరులకు హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలువుల మాధవరెడ్డి, ధర్మారెడ్డి, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దర్గాగా రహదారి కబ్జా



**శామీర్ పేట, మార్చి 26 (నిఘా న్యూస్):** శామీర్ పేట మండలం అలియాబాద్ నుండి మజీద్ పూర్ గ్రామానికి వెళ్లే నక్ష రోడ్ సర్వే నెంబర్ 582 నుండి 569 వరకు గల రహదారిని కబ్జా చేశారు. ఇట్టి దారిలో ప్రయాణించే వారి కష్టాలు తీర్చమని శామీర్ పేట మండల తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించి సర్వేయర్‌ను పంపి సర్వే చేయించిన ఎమ్మార్వో. సర్వేకు సహకరించినవారికి రెండు గ్రామాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలను సగ్గు శ్రీనివాస్ తెలియచేశారు.

# కరెంటు కోత.. దోమల మోత




- **ట్రాన్స్ కో గోల్నాక సెక్షన్ పరిధిలో తరచూ కరెంటు కోతలు**
- **అర్ధరాత్రి మూడు గంటల పాటు నిలిచిపోయిన కరెంటు**
- **ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**

**అంబర్ పేట, మార్చ్ 26 (నిఘా న్యూస్):** వేసవికాలం ప్రారంభం నుండే ట్రాన్స్ కో గోల్నాక సెక్షన్ పరిధిలో కరెంటు కోతలు ప్రారంభమయ్యాయి. ఈ సెక్షన్ పరిధిలోని బస్తీలలో ఐదు... పది నిమిషాలు కాదు ఏకంగా గంటల తరబడి కరెంటు పోతుంది. అది కూడా అర్ధరాత్రులు కరెంటు పోతుండడంతో జనాలు ఉక్కపోత, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. నిద్రలు కరువై ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారు. సాంకేతిక సమస్య, నిర్వహణ పేరుతో ఈ సెక్షన్ లో గంటల కొద్ది అప్రకటిత కరెంటు కోతలు విధిస్తున్నారు. పగలైతే ఏమో కానీ రాత్రిపూట కూడా గంటలపాటు కరెంటు తీసేస్తుండడంతో ప్రజలు నిద్రలు కరువై జాగారం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. గత సోమవారం అర్ధరాత్రి ఈ సెక్షన్ పరిధిలోని గోల్నాక వెజిటేబుల్ మార్కెట్, హనుమాన్ నగర్, భాగ్యనగర్, అంబేద్కర్ నగర్, కారా?నా గల్లీ, ఇందిరానగర్, తిలక్ నగర్, తాడి కంపౌండ్, సంజీవయ్య నగర్ తదితర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ఆయా ప్రాంతాల్లో ఏకంగా మూడు గంటల పాటు కరెంటు సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి సుమారు 12. 30 గంటల సమయంలో పోయిన కరెంటు మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు రాలేదు. అంటే మూడు గంటల పాటు ప్రజలు కరెంటు లేక నరకాన్ని చవిచూశారు. కరెంటు నిలిచిపోవడంతో ఫ్యాన్లు తిరగక ఉక్కపోతతో, దానికి తోడు దోమల బెడదతో పిల్లలు పెద్దలు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారు. 3 గంటలకు వచ్చిన కరెంటు మళ్లీ ఆరు గంటలకు సరిగ్గా నల్లాల్లో మంచినీళ్లు వచ్చే సమయానికి పోయింది. అరగంట పాటు రాలేదు. అదే సమయంలో మంచినీళ్లు పట్టుకోవడానికి జనాలు ఇబ్బందులు పడ్డారు. కింది నుంచి పై అంతస్తులకు నీళ్లు ఎక్కించాలంటే కరెంటు ఉండాలి. అదే సమయంలో కరెంటు పోవడంతో నీళ్ల తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి కరెంటు కోతల నుంచి తమను రక్షించాలని గోల్నాక సెక్షన్ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సమగ్ర సస్య రక్షణ పద్ధతులతో అధిక దిగుబడి


**మండల వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య**



**బెల్లంకొండ, మార్చ్ 26 (నిఘా న్యూస్):** మండలంలోని నదిరాజుపాలెం, న్యూ చిట్యాల గ్రామాల్లో బుధవారం "పొలంపిలుస్తుంది. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రబీ లో వేసిన వరి పంటలను పరిశీలించారు. వరిలో ముప్వ పురుగు ఆశించిందన్నారు. దాని నివారణకు కారాటాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరాకు 400 గ్రాములు పిచికారి చేసుకోవాలన్నారు. ప్రతి రైతు కనీసం మద్దతు ధర పొందాలంటే రైతు సేవ కేంద్రాల్లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రమాణాలు పాటించి కనీసం మద్దతు ధర, రూ.7550లు పొందొచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి డి. కృష్ణయ్య అన్నారు. ప్రతి రైతు విశిష్ట సంఖ్య కొరకు నమోదు చేసుకోవాలని అందుకు ఆధార్ కు లింక్ అయినా మొబైల్ నెంబర్ పట్టాదారు పాసుబుక్ కాపీ తో రైతు సేవా కేంద్ర సిబ్బందికి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గడ్డి పంపిణీ

**టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు ముని రెడ్డి**



**తిరుపతి, మార్చి 26 (నిఘా న్యూస్):** తిరుచానూరు శ్రీ దత్తాత్రేయపురం శ్రీ దత్తాత్రేయ కమిటీకి తిరుపతి టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో నిత్యవసర, పూజా సామాగ్రి, ట్రాక్టర్ పశువులకు మేత అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల మునిరెడ్డి మాట్లాడుతూ టూ వీలర్స్ మెకానికల్స్ కొన్ని అనివార్య కారణాలవల్ల ఆర్థిక ఇబ్బందులకు గురైతే టు వీలర్స్ మెకానికల్ తో పాటు వారి కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ దేవస్థానం కమిటీ ఆచార్య నందమూరి శేషయ్య చైర్మన్ ఆదినారాయణ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డిఆర్డిఏ, దేవస్థానం కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు మెకానిక్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేల పాలైన చేతికొచ్చిన పంట

- **నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**
- **కన్నీరు పెడుతున్న రైతన్నలు**
- **అఖిలభారత ఐక్య రైతు సంఘం డిమాండ్**

**మద్దూర్, మార్చి 26 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నందిపాడు, పల్లెర్ల గ్రామ శివారులలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం( వడగండ్ల వాన )కు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి డిమాండ్ చేశారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం మద్దూరు మండల కమిటీ అధ్యక్షులు బండమీది రాములు ఆధ్వర్యంలో నష్టపోయిన రైతు పొలాలను నందిపాడు, పల్లెర్ల గ్రామ శివారులలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మద్దూరు సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నర్సింలు, ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బి నారాయణ మాట్లాడుతూ నందిపాడు పల్లెర్ల గ్రామ శివారు భూములు సర్వే నంబర్ 15,16, 20,26, 53, 82, 100, 176, 177, 186, 187, 188, 189, 195 దాదాపు ఈ సర్వే నంబర్లలో 250 ఎకరాలకు పైగా రైతులు వరి సాగు చేశారు. దాదాపు 150 ఎకరాలలో వరి పంట వడగండ్ల వానకు నష్టం వాటిలిందని అన్నారు. రైతులు అనేక కష్టనష్టాలకోర్చి ప్రభుత్వం రైతు పెట్టుబడి సహాయం (రైతు భరోసా) అందకపోయినా



ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పులు తీసుకువచ్చి తమ పొలాలలో వరి, కీరదోస పెట్టారని తెలిపారు. వరి పంట ఒక ఎకరాకు 30 నుండి 40 వేల దాకా పెట్టుబడి పెట్టి ఎండలు ముదురు తుండడంతో బోరుపావులు అట్టడుగు పోవడంతో, వరి పంటలు ఎండిపోతున్నాయి. వరి పంటకు నీరు సరిపోక చేతికి వస్తుందో రాదో అని బోరు ద్వారా వస్తున్న బొట్టు బొట్టు నీటిని రాత్రింబవళ్లు కష్టపడి మడి మడి పారించి అడవి పందుల బెడద నుండి రక్షించుకుంటూ పంటను ఒక రకంగా చంటి బిడ్డవోలే కాపాడుతూ వారం, 15 రోజులు అయితే పంట చేతికి వచ్చే సమయంలో చేసిన అప్పులు కట్టి మిగిలిన పంటను తినడానికి ఉంటుందని కొంత సంబరపడుతున్న సందర్భంలో మాయదారి మహమ్మారి లాంటి గాలి, ధూళి, దుమారంతో పాటు వర్షం వడగండ్లు కురవడంతో పంట మొత్తం భూమి పాలైన పరిస్థితి. చేతికొచ్చిన పంట నేల పాలయ్యింది. దీనితో రైతులు దిక్కుతోచని స్థితిలో బోరునా విలపిస్తున్నారు. కీర దోస పెట్టిన రైతులు ఈసారి చేను బాగా ఎదిగి వచ్చింది కీర పూత పిందె బాగా పట్టింది. కాబట్టి దిగుబడి ఎక్కువ మొత్తంలో వస్తుంది ఈసారి అప్పులు చెల్లించి పిల్లల పెండ్లి చేయవచ్చునని భావించారు, కానీ వడగండ్ల వాన వారి పాలిట శాపమై కడగండ్లను మిగిల్చిందన్నారు. ప్రభుత్వం భీమా చెల్లించి ఉంటే రైతుకు కొంత ఊరట ఉండేది అన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి చేతికొచ్చిన పంట నష్ట పోవడంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో రైతు కొట్టుకపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు ముఖ్యంగా జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి నష్ట పోయిన రైతుల పొలాలను పరిశీలించి వారికి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి నరసింహులు రైతు సంఘం మండల నాయకులు బోడు కిష్టప్ప, బి.ఆంజనేయులు, నందిపాడు గ్రామ రైతులు గొల్ల గంగప్ప, మైపాల్, రాజు, మద్దూరు గుండప్ప, మదరప్ప, మొగులమ్మ, పెద్ద చెన్నప్ప, పీర్ సాబ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడుచింతలపల్లి ఎమ్మార్వో కార్యాలయం తనిఖీ



**శామీర్ పేట, మార్చి 26 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి బుధవారం మూడు చింతలపల్లి తహసీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసారు. ధరణిలో పెండింగ్ వివరాలపై అదనపు కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ధరణిలో ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఎంఆర్ఓ ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఫైల్స్ ను తొందరగా క్లియర్ చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ నర్సింహారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దాసి రెడ్డి గూడెంలో సాంబశివుడి 14వ వర్ధంతి

- నివాళులు అర్పించిన
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**వలిగొండ, మార్చి 26(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెం బిఆర్ఎస్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ ఉద్యమ నాయకులు కోనపురి సాంబశివుడి 14వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండిపై పోలీసులకు ఫిర్యాదు

- దొంగ నోట్లు ప్రింటింగ్ ప్రెస్ అంటూ నిరాధారమైన ఆరోపణలు
- కెసిఆర్ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసిన బండి సంజయ్
- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్




**ముస్తాబాద్, మార్చి 26(నిఘా న్యూస్):** హైదరాబాద్‌లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై నిరాధారమైన, వ్యక్తిగత ప్రతిష్టను, కుటుంబ విలువను దిగజార్చే విదంగా అనుచిత వ్యాఖ్యలు చేయడంపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ముస్తాబాద్ ఎస్సై సీహెచ్.గణేష్ కు పిర్యాదు చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకుడు శీలం స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ పై బీదర్ లో దొంగనోట్ల ముద్రణ ప్రింటింగ్ చేసినట్టు, ఆ నోట్లను ఎన్నికల్లో పంపిణీ చేశారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన నిరాధారమైన ఆరోపణలు కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చేకుట్రలో భాగమని పేర్కొన్నారు. సంజయ్ వ్యాఖ్యలతో యావత్ తెలంగాణ ప్రజలంతా కూడా మనస్థాపానికి గురైనారని, ఉన్నత పదవులలో ఉన్నటువంటి వ్యక్తులు ఇలాంటి అసత్య ఆరోపణలు, చేయడం తగదన్నారు.బండి సంజయ్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బాధ్యత కలిగిన కేంద్ర మంత్రి పదవిలో ఉండి తప్పుడు మాటలు మాట్లాడితే రానున్న రోజులలో తెలంగాణ ప్రజలు సరైన బుద్ధి చెప్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు యండి. జహంగీర్, బైతి నవీన్, పుల్లూరి శ్రీనివాస్, కోడె శ్రీను, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, ఉపాధ్యక్షుడు కరెడ్ల మల్లారెడ్డి, సురేష్, అనమేని వెంకటేష్, ఆంజనేయులు, మెంగని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని అడ్డుకోండి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కలిసిన జేఏసీ బృందం



**శేరిలింగంపల్లిం, మార్చి 26 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు,తాము చేస్తున్న పోరాటానికి తమ మద్దతు తెలియజేసి భూములను రక్షించేందుకు సహకారం అందించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని విద్యార్థులు కోరారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ యూనివర్శిటీ చెందిన కంచె భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం, వృక్షజాలం నశించి, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఇప్పటికీ యూనివర్శిటీ భూములను యూనివర్శిటీకి చెందినవిగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్స్ చేయించలేదని వారికి చెందిన భూములను వారికే అప్పజెప్పాలని కోరారు.

# ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి కలెక్టర్ స్వీట్ బాక్స్

- అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా కృషి
- మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్





తల్లాడ, మార్చి 26(నిఘా న్యూస్): ఆడపిల్ల పుట్టడం అదృష్టమని ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు. రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి-భరత్ నాయక్ దంపతులకు 2025మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్ ఫ్రూట్స్ సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భగవంతుడు అవకాశం ఇస్తే తనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని, ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య వ్యాపార ఆస్తి అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సునీతా విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని, అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ కొంత మంది ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమని అన్నారు.స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు.ప్రతి రంగంలో మహిళలు రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందజేసి, ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బానోతు కృష్ణవేణి అత్త బాణోత్ ఇందిరా మాట్లాడుతూ ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజు అని జిల్లా కలెక్టర్ ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతి అని జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేస్తామని మా అమ్మాయి పెద్దైన తర్వాత కలెక్టర్ ఇచ్చిన సర్టిఫికెట్ చూపెట్టి ఈనాటి విషయాలు తెలుపుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె రామ్ గోపాల్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్ డిహెచ్ఈడబ్ల్యూ సమీన్ తహసిల్దార్ గ్రామస్తులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డా.అజ్మనాజ్‌ను విధుల నుండి తొలగింపు

- జహీరాబాద్ ఆసుపత్రిలో గర్భిణీలను ప్రైవేటుకు తరలిస్తున్నట్లు నిర్ధారణ
- ఇద్దరికి షోకాజు నోటీసులు
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





**సంగారెడ్డి, మార్చి 26 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డాక్టర్లు తమ విధులను నిర్లక్ష్యం చేస్తున్నా డాక్టర్ పై జిల్లాకలెక్టర్ కోరాడ జూలుపించారు. బుధవారం మాతా-శిశు సంరక్షణ కార్యక్రమాల గురించి ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సంకృత భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ వైద్యులు బాధ్యతల విస్మరించి నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వ వైద్యులను తొలగించాలని జిల్లా వైద్య అధికారి గాయత్రి దేవి కి ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. మరో ఇద్దరు వైద్యులకు షోకాజు నోటీసులు ఇచ్చామని తెలిపారు. జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అజ్మనాజ్ గర్భిణులను ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఆ డాక్టర్ ను విధుల నుండి తొలగించాలని డి ఎం ఎన్ అండ్ హెచ్ ఓ గాయత్రి దేవికి కలెక్టర్ ఆదేశాలు జారీచేశామన్నారు. అలాగే, దౌల్తాబాద్, మల్చల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు వైద్యులకు షోకాజు నోటీసులు పంపాలని సూచించారు. 2023-24 సంవత్సరంతో పోల్చితే 2024-25లో మాతా-శిశు మరణాల శాతం 50 శాతం తగ్గిందని పేర్కొన్నారు. హై రిస్క్ కేసులు ఏరియా ఆసుపత్రుల్లోనే వైద్యం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు గర్భిణులను క్రమం తప్పకుండా పరిశీలించి, వైద్య సలహాలు, పోషకాహారం, అవసరమైన మందులు అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు.అదే విధంగా, వైద్య అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించి వైద్య సేవలు సరైన విధంగా అందుతున్నాయా లేదా అనేది వైద్య అధికారి పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి గాయత్రి దేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్, వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, ఎ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్‌లో దోపిడీ ముఠా భూ ధందాలు

- అడిగేవారు ఆపేవారు లేరా అంటున్న ఆదివాసి సంఘాలు
- సర్వేకు వెనకడుగు వేస్తున్న అధికారులు
- అధికారుల తీరుపై మండిపడ్డ ఆదివాసి సంఘాలు




**ఇల్లందు, మార్చి 26 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం పూర్తిగా ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతం అయినప్పటికీ ఆదివాసి చట్టాలు అమల్లో ఉన్న. ఆ చట్టాలను దిక్కరిస్తూ కొందరు సిండికేట్ గా ఏర్పడి ఓ కోడ్ గా అని పిలవబడే ఓ ముఠా భూదందాలు నిర్వహిస్తున్నారంటూ ఆదివాసి సంఘాలు ఆరోపిస్తున్నారు. సుభాష్ నగర్ పరిధిలో 603 సర్వే నెంబర్‌లో 2014 నుండి భూ వివాదం కోర్టులో నడుస్తున్నది. కోర్టు నిబంధనలను ధిక్కరిస్తూ సిండికేట్ గా ఏర్పడ్డ ఓ ముఠా చట్టంతో మాకు పనిలేదు, చట్టం మాకు చుట్టం అంటూ కోర్టు నుండి వచ్చే తీర్పు కోసం వేచి ఉండాలా అంటూ, ఓ తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ తో నిర్మాణానికి పూనుకోవడం వాళ్ళ భూ దందాలకు నిలువుటద్దంలా ఉందన్నారు. వివాద స్థలంలో బ్రతుకు తెరువు కోసం ఓ ఆదివాసి కుటుంబానికి చెందిన రేకుల షెడ్డును బలవంతంగా తొలగించి నిర్మాణానికి పూనుకోవడం వాళ్ల రాక్షతత్వానికి నిదర్శనం అంటున్న సంఘాలు. నయీమ్‌ని తలపించేలా భూదందాలు అమాయకులను భయభ్రాంతులకు గురి చేయడం వీళ్ళ నైజం అంటున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఓ పదవి పొంది ఆ పదవిని అంటీ పెట్టుకొని ఆదివాసీల బలహీనతను.ఆర్థిక స్తోమతను టార్గెట్ చేసి వాళ్ల పంట భూములను తక్కువ దరకు చేజిక్కించుకోవడం అధిక రేట్లకు అమ్మడం వీళ్ళ దినచర్య అంటున్న సంఘాలు, ఎదురు తిరిగిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఏదైనా కేసులలో ఇరికించడం వీళ్లకు వెన్నతో పెట్టిన విద్య అంటూ సంఘాలు ఆరోపిస్తున్నారు. ఈ సిండికేట్ ముఠా ప్రభుత్వమా ప్రవేట్ స్థలమా చూసేది లేదు. కన్ను పడితే కబ్జానే అంటూ ఆగ్రహించారు. వీళ్ళ భూదాహానికి అనేక ఆదివాసీ కుటుంబాలు భూములు కోల్పోయారని పేర్కొన్నారు. మండలంలో 1/70యాక్ట్ అమల్లో ఉందా అనేది ప్రశ్నార్ధకంగా మారింది. ఏజెన్సీ చట్టాలు అతిక్రమించి భూములు అమ్మకాలు కొనుగోలు నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు కనబడడం లేదని ఆదివాసీ సంఘాల నాయకులు ఆగ్రహిస్తున్నారు. ఏజెన్సీ చట్టాలు అతిక్రమించి (ఓ కోడ్ గా పిలవబడే) భూధందా ముఠాపై స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని ఆదివాసి సంఘాలు కోరుతున్నారు.

## ప్రియురాలి హత్య కేసులో ... పూజారి వెంకట కృష్ణకు జీవిత ఖైదు

- 10 లక్షలు జరిమానా విధించిన
- జిల్లా న్యాయమూర్తి జయప్రసాద్



**శంషాబాద్, మార్చి 26 (నిఘా న్యూస్):** గత సంవత్సరం అప్సర అనే మహిళా హత్య స్థానికంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. సరూర్ నగర్ ప్రాంతానికి చెందిన కారుగంటి అప్సర (30)ను అదే ప్రాంతానికి చెందిన పూజారి వెంకట సూర్య సాయి కృష్ణ, అలియాస్, సాయి కృష్ణ(36)తనకు పెళ్ళి అయిన విషయాన్నీ దాచిపెట్టి ,ప్రియురాలు అయిన అప్సరను ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి, శారీరకంగా అనుభవించి మోసం చేసాడు. పెళ్ళి చేసుకోమని పూజారి సాయి కృష్ణ ను,పదే పదే అడగడంతో ఎలాగైనా వదిలించుకోవాలని, ముందుగా ఓ పథకం పన్నాడు. గత సంవత్సరం కారులో శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పరిధిలోని నవరంగ్ వెంచర్ వద్దకు అప్సర ను తీసుకువచ్చాడు.అప్సర ముఖానికి ప్లాస్టిక్ కవర్ ను బిగించి,ఊపిరాడకుండ చేసి,తలపై బండ రాయితో మోది హత్య చేసాడు. రెండు రోజులు మృతదేహాన్ని తన కారులోనే ఉంచి, మరుసటి రోజు సరూర్ నగర్, ఎస్ఆర్ఓ, కార్యాలయం వెనుక గోతి తీసి ఎవరికి అనుమానం రాకుండ, పూడ్చి పెట్టాడు.ఈ కేసుపై ఇన్స్పెక్టర్ ఎ.శ్రీధర్ ఛార్జిషీట్ ఫైల్ చేయగా, ప్రభుత్వం తరపున పీపీ రవి కుమార్,వాదనలు వినిపించారు. రంగారెడ్డి జిల్లా న్యాయస్థానం, అన్ని ఆధారాలను పరిశీలించి,అప్సర ను హత్య చేసినట్టు నిర్ధారించి, నింధితుడు అయిన అయ్యగారి వెంకట సూర్య సాయి కృష్ణ, రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి జయప్రసాద్,10 లక్షల జరిమానా జీవిత ఖైదు శిక్షణ అమలు చేశారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్లు అయిన ఎఎస్ఐ,రామిరెడ్డి, ఎండి ఖాజా భాషా, కానిస్టేబుల్ నరేంద్ర రెడ్డి,లను ఇన్స్పెక్టర్ అభినందించారు.

## ఐపీఎల్ మ్యాచ్ లకు ఆర్టీసీ బస్సులు




**ఉప్పల్, మార్చి 26 (నిఘా న్యూస్):** హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్లకు వెళ్లే అభిమానులకు టిడి ఆర్టీసీ శుభవార్త చెప్పింది. జిహెచ్ఎంసి పరిధిలోని 24 డిపోల నుంచి స్టేడియానికి 60 స్పెషల్ బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. మార్చి 27, ఏప్రిల్ 6, 12, 23, 25, 10, 20, 21 తేదీలలో ఉప్పల్లో మ్యాచ్ లు జరగనున్నాయి.

## శంకుస్థాపనల ఫ్యాక్టరీగా కడప ఉక్కు

- టెంకాయలు కొట్టడానికి 10 కోట్లు ఖర్చుచేసిన వైనం
- కడప ఉక్కు- ఆంధ్రుల హక్కు అంశంపై జిల్లా సదస్సు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి



**పొద్దుటూరు, మార్చి26 (నిఘా న్యూస్):** పొద్దుటూరు సిపిఎం, కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణ కమిటీ కార్యదర్శి కే.సత్యనారాయణ అధ్యక్షతన కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే అంశంపై కడప జిల్లా సదస్సు జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కే.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విభజన చట్టం 2014 పార్లమెంటు హామీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం కేంద్ర ఉక్కు పరిశ్రమల నిర్మాణ సంస్థ "సేయిల్" ఆధ్వర్యంలో కడప జిల్లాలో నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. విభజన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉద్యోగాలు పెరగాలన్నా, దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం రాయలసీమ అభివృద్ధి కావాలన్నా, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం తప్పనిసరి అని వారు నొక్కి చెప్పారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలు ఏ ఒక్కటి నేటి వరకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు గానీ, కేంద్రంలో, రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్, వైసీపీ పార్టీలు గానీ, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణంపై ఆసక్తి కనపరచడం లేదని వారు విమర్శించారు. 2025 రాష్ట్ర బడ్జెట్లో గాని, కేంద్ర బడ్జెట్లో గాని, కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదన్నారు. కేంద్రంలో కొలువుతీరిన బిజెపి మైనార్టీ ప్రభుత్వం అడగక పోయినా రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్ష పార్టీలు టిడిపి, వైసిపి లు మద్దతిస్తున్నాయని అయినప్పటికీ రాష్ట్రానికి నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఇప్పటికైనా రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్షాలు పార్టీలు బిజెపి వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమ బాట పట్టాలని వారు పిలుపునిచ్చారు. రాయలసీమలోని కాటన్ మిల్లులు, పాల పరిశ్రమలు, ఆల్విన్ సంస్థలు, నూనె మిల్లులు, పేపర్ మిల్లులు అనేకం మూతపడ్డాయని అన్నారు. రాష్ట్ర విభజన ద్వారా వచ్చిన ఒకే ఒక్క కడప ఉక్కు ఫ్యాక్టరీ కూడా శంకుస్థాపనల పరిశ్రమగాను, టెంకాయలు కొట్టడానికి 10 కోట్ల రూపాయలు ఖర్చుచేసిన వైనం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి 500కోట్లు ఇస్తానని పార్లమెంటులో ప్రకటించిన బిజెపి ప్రభుత్వం, 50 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకునిందని విమర్శించారు. జిల్లాలోని ప్రతి గ్రామం నుండి పార్లమెంట్ వరకు కడప ఉక్కు ఉద్యమ వాణి వినిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మి, జమ్మలమడుగు కార్యదర్శి ఏసుదాసు, సిపిఎం సీనియర్ నాయకులు వి.పీ.బయన్న, పులివెందుల కార్యదర్శి గఫూర్, మైదుకూరు కార్యదర్శి షరీఫ్, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ సురేష్, ఐద్వా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, లాయర్ హరిత, పొద్దుటూరు పట్టణ కమిటీ సభ్యులు బాబు, సర్వేశ్వరమ్మ, వెంకటసుబ్బయ్య, నాగలక్ష్మి, రాములమ్మ, కృష్ణారెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు విశ్వనాథ్, దేవిడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్ తదితరులు మాట్లాడారు.

## వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట

- హాజరైన శబరిమల ఆలయ ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ కంటారు రాజీవరు తాంత్రి స్వామి
- పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్‌నగర్/నందిగామ, మార్చ్ 26(నిఘా న్యూస్):** ఆధ్యాత్మిక శోభతో నందిగామ అయ్యప్ప దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. బుధవారం శబరిమల ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ కంటారు రాజీవరు తాంత్రి స్వామి ఆయన బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప, గణపతి, అమ్మవారు, నవగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కేరళ శబరిమల ఆలయ ప్రధాన తాంత్రి బ్రహ్మశ్రీ కంతారు రాజు విగ్రహ ప్రతిష్టాపన చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తపరిచారు. ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి దేవాలయాన్ని కనివిని ఎరుగని రీతిలో నిర్మించడం ఆధ్యాత్మిక వైభవానికి చిహ్నం అని అన్నారు. అయ్యప్ప భక్తులు ఎన్నో కఠిన నియమాలు ఉపవాసాలతో స్వామిని స్మరించి లోక కళ్యాణం కోసం పడే తపన దీక్షలు ఎంతో గొప్ప వని అన్నారు. మానవ జన్మ అత్యుత్తమమైనదని ఈ సృష్టిలోని 84 లక్షల జీవరాశులలో ఏ జీవరాశికి లేనిది మానవునికి మాత్రమే ఉన్నది జ్ఞానం మాత్రమేనని ఆయన అన్నారు. అన్ని జీవరాశులలో ఆత్మ ఒక్కటే ఐనప్పటికి మానవ శరీరానికి మాత్రమే ఆలోచన జ్ఞానం ఉందన్నారు. ఆలోచన వేరు ఆలోచన జ్ఞానం వేరని సృష్టిలో ప్రతి జీవి ఆలోచిస్తుంది కాని వాటి ఆలోచనలకు పరిమితి ఉందని మనో జన్మకు పరిమితి లేదని ఆలోచన ఆధ్యాత్మికం వైపు నడిపిస్తే సమాజం సుఖశాంతులతో వర్ధిల్లుతుందని అన్నారు. ఈ ప్రపంచంలో అయ్యప్ప స్వామి భక్తుల ఐక్యత శక్తికి ఏది సాటి రాదని అన్నారు. అయ్యప్ప భక్తులు ఐక్యతతో ఇంత పెద్ద దేవాలయాన్ని ఈ ప్రాంతంలో నిర్మించడం అభినందనీయమని భక్తులను అభినందించారు. ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాల రూపంలో ఒక రూపాయి నుండి కోటి దాకా ఇచ్చినవారు ఉన్నారని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు. స్వామి ఆశీర్వచనాలు అదేవిధంగా తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కేంద్రం పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, పెంజర్ల శేఖర్ రెడ్డి, ఉమ్మడి మండలాల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ యాదవ్, హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, నర్సప్ప గూడ కృష్ణ, చంద్రకాంత్, తులసి రామ్, షాద్ నగర్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com